రోయ్ లే-అవుట్‌లో
40x40 కమర్షియల్ గొడౌన్ గ్రౌండ్ ఫ్లోర్
40x40 ఫస్ట్ ఫ్లోర్
అద్దెకు ఇవ్వబడును
కాంటాక్ట్ నెంబర్లు 9441937973 9440343432
నియర్ జోసెఫ్ కాన్వెంట్, శ్రీకాకుళం.

సంచలన సాయంకాల పత్రిక
# సత్యం
https://www.satyamdaily.net/
శుక్రవారం 4-10-2024
సంపుటి: 20 సంచిక: 164
పేజీలు: 4 వెల: రూ.1

ICL COURIER
INTERNATIONAL COURIER & CARGO
విదేశాలకు అతి తక్కువ ధరలో వేగవంతమైన సర్వీసు
పచ్చళ్లు, బట్టలు, పిండివంటలు, బుక్స్, స్వీట్స్, మెడిసిన్స్ మొదలగునవి పంపించబడును.
- Free Door Step Pickup - World wide Services
- Low Cost & Fastest Delivery - Easy Online Tracking
- Safe & Secure Delivery - Free Box Packing
దూదివారి కోవెల ప్రక్కన, చిన్నబజార్ రోడ్, శ్రీకాకుళం.
9989172822, 9505944472, 9248199493







## తెల్లకార్డు.. పింఛన్.. ఇళ్లు

- ప్రజా దర్బార్‌లో సమస్యల ఏకరువు
- ఎమ్మెల్యే శంకర్ వినూత్న ప్రయత్నంపై సర్వత్రా హర్షం



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

కూడు, గూడు, గుడ్డ నినాదంతో అధికారంలోకి వచ్చిన అనేక పార్టీలు తర్వాత కాలంలో వాటిని విస్మరించాయి. గడిచిన పదేళ్లలో 20 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని ప్రధాని మోడీ అనేక సందర్భాల్లో ప్రకటించారు. ఇవన్నీ పేదరిక నిర్మాలనలో కొలమానాలను అనుసరించి రూపొందించిన అంకెలుగానే చూడాలి. స్వాతంత్ర్యం సాధించుకొని 75 ఏళ్లు పూర్తిచేసుకొని ఆజాదీ కా అమృత్ మహోత్సవం కార్యక్రమాన్ని ఏడాది పాటు దేశమంతా నిర్వహించుకున్నాం. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఇప్పటికీ కూడు, గూడు, గడ్డకు నోచుకోనివారు ఇంకా ఉన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవం ఘనంగా నిర్వహించినా ఆ ఫలాలు ఇంకా క్షేత్రస్థాయికి చేరలేదని బాధితులంతా సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరగడం - మిగతా 4లో

## కళింగ కార్పొరేషన్ చైర్మన్‌గా మొదలవలస?

- డీసీసీబీ అడుగుతున్న బాబ్జీ
- తూర్పుకాపు కార్పొరేషన్‌కు 56 దరఖాస్తులు
- నియోజకవర్గానికి రెండు చొప్పున డైరెక్టర్ పోస్టుల భర్తీ
- మంగళవారం నాటికి టీటీడీ చైర్మన్ ఖరారు

### సుడా కావాలని పట్టుపడుతున్న బీజేపీ





(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ చైర్మన్‌గా ఆమదాలవలసకు చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు మొదలవలస రమేష్ పేరును ఖరారు చేసినట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల భోగట్టా. రాష్ట్రంలో 20 ప్రధాన కార్పొరేషన్లకు కొద్ది రోజుల క్రితం చైర్మన్లను, కొందరు డైరెక్టర్లను నియమించిన విషయం విదితమే. ఇది కాకుండా 72 కుల కార్పొరేషన్లకు కూడా చైర్మన్లు, డైరెక్టర్లను నియమించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధపడుతోంది. ఇందులో భాగంగానే కళింగ కార్పొరేషన్‌ను మొదలవలస రమేష్‌కు ఇస్తున్నట్టు భోగట్టా. మొన్నటికి మొన్న నియమించిన రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్ శుక్రవారం అమరావతిలో బాధ్యతలు స్వీకరించారు. వీటిని తాత్కాలికంగా జిల్లాకు ఇద్దరు చొప్పున డైరెక్టర్లను నియమించారు. కార్పొరేషన్ సైజ్‌ను బట్టి 10 మంది, గరిష్టంగా 14 మంది డైరెక్టర్లను నియమించే అవకాశం ఉంది. ఇప్పుడు నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున డైరెక్టర్లను నియమించడానికి కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఆమదాలవలస నియోజకవర్గానికి చెందిన ఓ శిష్టకరణ సంఘ నాయకుడికి గురువారం ఫోనొచ్చింది. ఈ కార్పొరేషన్‌కు డైరెక్టర్‌గా నియమించడానికి ఎమ్మెల్యే నుంచి సిఫార్సు లేఖ వచ్చిందంటూ ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైకాపా మాదిరిగా కుల కార్పొరేషన్లను ఏర్పాటుచేసి వదిలేయకుండా వాటికి విధి విధానాలను ఇప్పటికే కూటమి ప్రభుత్వం సిద్ధం చేసింది. చైర్మన్‌తో పాటు డైరెక్టర్‌కు - మిగతా 4లో




# సైలెంట్ మోడ్‌లోకి వైకాపా నేతలు



- కేసులకు భయపడొద్దంటున్న జగన్
- ఓడితే గాని అధ్యక్షుడికి తత్వం బోధపడలేదు
- టీడీపీ పాలనపై నోరెత్తమంటున్న కేడర్

> కేవలం సలహాదారుల మాటలు విని మంత్రిస్థాయి నాయకులు కూడా తనను కలిసే అవకాశం లేకుండా చేసుకున్న జగన్ కోసం ఎందుకు మాట్లాడాలన్న భావన నాయకుల్లో ఉంది. పార్టీ మారే అవకాశం లేకపోయినా జగన్‌కు తెలిసిరావాలన్న కోణంలోనే రాష్ట్రంలో అనేకమంది మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇక అప్పటి మాదిరిగానే ఇప్పుడూ ఒక భజన బృందం జగన్ వెనుక నడుస్తోంది. వీరి వల్ల పార్టీకి పైసా ప్రయోజనం ఉండదు. కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో ఉన్న వైఫల్యాలను ఎత్తి చూపడానికి కూడా ఎక్కడా కదర్ ముందుకు రావడంలేదు. వీరంతా సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారని మరోసారి గుర్తుచేసుకోవాలి.




(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైకాపా నేతలు సైలెండ్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. కేవలం తమకు 11 స్థానాలు మాత్రమే వచ్చాయన్నది వీరి బాధ కాదు. 40 శాతం ఓట్ షేర్ ఉన్న పార్టీలో ఉన్నామని బయటకు చెబుతున్నా, గడిచిన ఐదేళ్లలో పార్టీ అధినేత, అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తమ మాటను ఏమాత్రం పట్టించుకోలేని కోపాన్ని మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు ఈ విధంగా సెలెంట్ మోడ్‌లో వ్యక్తం చేస్తున్నారు. తిరుపతి లడ్డూలో కల్తీ జరిగిందన్న వ్యవహారం పతాక శీర్షికలకు ఎక్కినప్పుడు వాస్తవానికి జగన్మోహన్‌రెడ్డి ఒంటరేనని అర్థమైంది. అయితే ఒకటికి రెండుసార్లు టీడీపీతో పాటు కూటమి నేతలు కెలకడం వల్ల సైలెంట్ మోడ్‌లో ఉన్న కొడాలి నాని, పేర్ని నాని లాంటి ఒకరిద్దలు బయటకు వచ్చి స్టేట్‌మెంట్లు ఇచ్చి వెనక్కు వెళ్లిపోయారు. కారణం.. తాము మంత్రులుగా ఉన్నా తిరుమల తిరుపతి దేవస్థానంలో సుప్రీంగా వ్యవహరించిన అప్పటి ఈవో ధర్మారెడ్డి మాటే చెల్లుబాటు కావడం. టీటీడీ బోర్డు చైర్మన్‌గా భూమన కరుణాకరరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి పని చేయడం వల్ల ఈ కల్తీలో తమ పాత్ర లేదని చెప్పడానికి మీడియా ముందుకు వచ్చారు తప్ప రాజకీయంగా జగన్‌కు తోడు నిలిచిన నాయకులు కనపడలేదు. దీనికి కారణం ప్రధానంగా జగనే. కేవలం సలహాదారుల మాటలు విని మంత్రిస్థాయి నాయకులు కూడా తనను కలిసే అవకాశం లేకుండా చేసుకున్న జగన్ కోసం ఎందుకు మాట్లాడాలన్న భావన నాయకుల్లో ఉంది. పార్టీ మారే అవకాశం లేకపోయినా జగన్‌కు తెలిసిరావాలన్న కోణంలోనే రాష్ట్రంలో అనేకమంది మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇక అప్పటి మాదిరిగానే ఇప్పుడూ ఒక భజన బృందం జగన్ వెనుక నడుస్తోంది. వీరి వల్ల పార్టీకి పైసా ప్రయోజనం ఉండదు. కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో ఉన్న వైఫల్యాలను ఎత్తి చూపడానికి కూడా ఎక్కడా కదర్ ముందుకు రావడంలేదు. వీరంతా సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారని మరోసారి గుర్తుచేసుకోవాలి. కాకినాడ రూరల్ టీడీపీ ఎమ్మెల్యే పంతం నానాజీ అక్కడే ఒక దళిత వైద్యుడిపై దాడి చేస్తే, కనీసం కాకినాడలో వైకాపా నాయకులు ప్రెస్‌మీట్ కూడా పెట్టలేకపోయారు. అదే వైకాపా హయాంలో ఇలాంటి దళిత డాక్టర్ సుధాకర్‌ను వైకాపా నేతలే పొట్టన పెట్టుకున్నారని టీడీపీ ఏకంగా ఉద్యమాన్నే నడిపింది. ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి కేసులకు భయపడొద్దని, తనను 16 నెలలు జైలులో పెట్టి హింసించడం తప్ప ఏమీ చేయలేకపోతున్నారని తన కేడర్‌కు భగవద్గీత చెబుతున్నారు. కానీ 2014-19 మధ్యకాలంలో జగన్మోహన్‌రెడ్డి కోసం జైలుకెళ్లిన, కేసులు మోసిన ఎంతమంది కార్యకర్తలను ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత విముక్తి కల్పించారో చెప్పుకోవాలి. అలాగే కాంగ్రెస్ పార్టీని వీడి బయటకు వచ్చిన తర్వాత ఆయన వెంట నడిచిన భూస్వాములు ఇప్పుడు ఏ పరిస్థితుల్లో ఉన్నారో తెలుసుకోవాలి. అధికారంలో లేనన్నాళ్లూ బట్టలు చించుకున్న నేతలు, అధికారం వచ్చిన తర్వాత జగన్మోహన్‌రెడ్డిని గాని, స్థానిక పెద్ద నాయకులను గాని కనీసం కలిసే పరిస్థితి లేకుండా పోయింది. రాజశేఖరరెడ్డి హయాంలో గానీ, తెలుగు దేశం పార్టీ సుదీర్ఘ రాజకీయ చరిత్రలో గానీ ఇలా రోడ్డున పడిపోయిన కార్యకర్త కనపడడు. ఒకసారి కాకపోతే ఒకసారైనా గుర్తింపునకు నోచుకున్నారు. నిన్నకాక మొన్న స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా రాగోలుకు చెందిన సీర రమణయ్యను నియమిం చడమే ఇందుకు నిదర్శనం.

### ఓడితే గానీ 'అనుబంధం' తెలియలేదు!

జగన్ మోహన్ రెడ్డికి ఓటమి వస్తే కానీ పార్టీ కార్యకర్తలు, అనుబంధ విభాగాలు గుర్తుకు రాలేదు. అద్దాల మేడలో ఉన్న జగన్ మోహన్ రెడ్డిని ఒక ఓటమి భూమి మీదకు తెచ్చింది. జగన్ మోహన్ రెడ్డి చుట్టూ భజన చేసి కీర్తించేవారు ఎక్కడకు పోయారో తెలియదు. అధికారంలోకి వచ్చాక వాలంటీర్లు, సచివాలయం నా మానస పుత్రికలంటూ నిరంతరం మాట్లాడే జగన్ పార్టీలో మొన్న అనుబంధ విభాగాలతో మీటింగ్ పెట్టడం చూస్తే ఆశ్చర్యకరంగా ఉంది. ఐదేళ్లు అధికారం ఉంటే పరదాలు కట్టి తిరిగినప్పుడు కార్యకర్తలు గుర్తు లేరా? సోషల్ మీడియా కార్యకర్తల మీద కేసులు పెడితే సోషల్ మీడియా కార్యకర్తలు గుర్తు లేరు. బద్వేల్, తిరుపతి ఉప ఎన్నికల్లో కరోనా వచ్చి చనిపోయినవారు గుర్తున్నారా? ఉప ఎన్నికలలో పని చేసి కరోనా వచ్చి హాస్పిటల్లో లక్షలు ఖర్చు పెట్టుకొని ప్రాణాలు కాపాడుకున్నవారు గుర్తు ఉన్నారా? ఒక్కరినైనా పలకరించారా? జగన్ కోసం ఎవరు పని చేశారో, చేస్తున్నారో కనీసం గుర్తున్నారా? కేవలం ఆ నలుగురు తప్ప ఎవరు గుర్తు లేరు. 2019ఎన్నికల ముందు పాదయాత్రలో ప్రతి మీటింగ్‌లో అధికారంలోకి వస్తే కార్యకర్తల అందరి జీవితాలు తాను మారుస్తా అన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక కార్యకర్తల జీవితాలు నాశనం చేసి ఆయన చుట్టూ ఉన్న నలుగురి జీవితాలు మార్చారు. జగన్ పాలనలో బాగుపడినది కేవలం భజనపరులు, అధికారులు మాత్రమే. జగన్ ముందు రివ్యూ చేయాల్సింది అధికారంలో ఉన్నప్పుడు సచివాలయం, ఆర్బికే, హెల్త్ సెంటర్లు, బల్క్‌మిల్క్ సెంటర్లు, ప్రహరీ గోడలు కట్టిన వైకాపా కార్యకర్తలతో మాట్లాడాలి. మున్సిపాలిటీలో వందల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లతో మాట్లాడితే చాలా స్పష్టంగావారి బాధలు అర్థమవుతాయి. పులివెందుల నియోజకవర్గ మున్సిపాలిటీలో ఎంత బిల్లులు పెండింగ్ పెట్టారో ఓడిపోయిన తర్వాత జగన్ పులివెందులకు వెళ్తే గానీ తెలియలేదు. అనుబంధ విభాగాలతో మా చెవిరెడ్డెన్న చూసుకుంటాడు.. రామకృష్ణారెడ్డి అన్న చూసుకుంటాడు.. సాయిరెడ్డెన్న చూసుకుంటాడు.. ధనుంజయ రెడ్డన్న చూసుకుంటాడు.. నా పీఏ కెఎన్నార్ చూసుకుంటాడు.. అనకపోవడమే సంతోషం. 15 అనుబంధ విభాగాలకు అధ్యక్షులను నియమిస్తే, అందులో పాతవారు దాదాపు 12 మంది ఉన్నారు. ముగ్గురిని కొత్తవారిని నియమించారు. ఇంకా పార్టీలో కొత్త వారికి ఎప్పుడు అవకాశం ఇస్తారు?

• ఎడిటోరియల్

# అంత దిగజారడం అవసరమా?

కొండా సురేఖ మాజీ నక్సల్.. ఆమె మహిళల పట్ల, అణగారిన వర్గాల పట్ల ఒకింత సానుకూల దృక్పథం కలిగి ఉండాల్సిన మనిషి. కొండా సురేఖ ఒక రాజకీయ నాయకురాలు.. ఎంతో హుందాతనం ప్రదర్శించాలి, సాటి మహిళలకు మార్గదర్శిగా మెలగాలి. అంతకు మించి ఒక మహిళ. మహిళా రాజకీయ నాయకురాలకు స్త్రీల పట్ల గౌరవం, సానుకూల వైఖరి ఉండటం ఉత్తమం. కానీ అవన్నీ పట్టవు అన్నట్టు ఒక కళాకారిణి కోసం దిగజారి మాట్లాడాల్సిన అవసరం అస్సలు లేదు. ఇలాంటి అహంకార ధోరణి కలిగిన వాళ్లవలన ప్రభుత్వాలకు, ముఖ్యంగా పార్టీల మనుగడను తీవ్ర ఇబ్బంది. సమంతా, నాగచైతన్యలు విడిపోవాలనే నిర్ణయం తీసుకున్నట్టు అధికారిక సమాచారమేమీ రాక ముందే తిరుమలలో వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుని వస్తున్న నటి సమంతను ఆలయం బయట ఒక రిపోర్టర్ అడిగిన ప్రశ్న – 'మీరు విడాకులు తీసుకోబోతున్నారని రూమర్స్ వస్తున్నాయి మేడమ్..!'... దానికి ప్రతిగా సమంతా ఇచ్చిన జవాబు – 'గుడికి వచ్చి, బుద్ధి ఉందా ?'. సినిమా నటులంటే అసలు ఒకప్పుడు గౌరవం ఉండేది కాదని, పిల్లనిచ్చి పెళ్లి చేయడానికి కూడా ముందుకొచ్చేవారు కాదని, అక్కినేని నాగేశ్వరరావు తను గురించి చెప్పాల్సి వచ్చినప్పుడు చెప్పేవారు. అంటే సినిమా నటులు విలువలతో ఉండరని, వాళ్లు సమాజానికి ఏ విధంగాను ఉపయోగపడే వ్యక్తులు కాదని అప్పటి జనం ఆలోచన, ఈ ఆలోచన నిజమే అన్నట్టు సినిమా ఇండస్ట్రీలోకి తెర తీసి చూస్తే కనపడుతుంది, సినిమాల్లో నటించాలనే కోరికతో వచ్చే మహిళా నటుల్ని ఏవిధంగా ట్రీట్ చేస్తారో.. వాళ్ల పట్ల పురుష నటుల ప్రవర్తన ఎలా ఉంటుందో చాలామంది నటీమణుల జీవితాల్ని పరిశీలించినా, వాళ్లను కదిపినా భయంకర విషయాలు బయటపెడతారు. అలనాటి సావిత్రి నుంచి నేటి తరం సిల్క్‌స్మిత వరకు ఇండస్ట్రీలోని పురుష నటుల చేతిలో జీవితాల్ని వృధా చేసుకుని దిక్కులేని చావులకు లోనైనవాళ్లే. తెలుగు సినిమా పరిశ్రమలో ఎంత దగుల్బాజీ తనముంటుందో, మహిళా నటులు ఎంతటి దుర్భర పరిస్థితులు ఎదుర్కొని చివరకు పడక మంచాల దగ్గర లొంగిపోయి ఉండాల్సి వస్తుందో సీనియర్ నటి, భరతనాట్య కళాకారిణి వేంపు పాత్రలతో పరిచయమై హాస్యపాత్రలు, సహనటి పాత్రలు వేసిన జయలలిత మాటల్లో వింటే భయము, జాలి కలుగుతాయి. ఆమని అనే హీరోయిన్ పాత్రధారి తనను చీర విప్పి చూపించమన్నారని వాపోయింది. ఇదిలా ఉంటే అన్నపూర్ణ స్టూడియో కుటుంబంలోని అక్కినేని నాగార్జున కోడలిగా ప్రవేశించి విడాకులు తీసుకుని స్వతంత్రంగా జీవితాన్ని సాగిస్తూ అదే ధైర్యంతో తిరిగి తెలుగు, తమిళ సినిమాలో నిలదొక్కుకుని సెకండ్ జర్నీ చేస్తోన్న సమంతను నాగార్జున ఫ్యాన్స్ ట్రోల్ చేసి ఆ సంఘటన లోంచి బయటపడుతున్న ప్రశాంత సమయంలో తెలంగాణ కాంగ్రెస్ మహిళా మంత్రి మీడియా జర్నలిస్టుల ముందు సమంతకు చెందిన వ్యక్తి గత విషయాలు మాట్లాడి నివ్వెరపరిచింది, సమంతకు విడాకులు ఇప్పించడం వెనక బీఆర్ఎస్ నేత కేటీఆర్ పాత్ర ఉందని, తన తండ్రి కేసీఆర్ పాలనా హయాంలో అక్కినేని కుటుంబానికి చెందిన ఎన్–కన్వెన్షన్ హాల్‌ని (ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిన హైడ్రా కూల్చివేతలో భాగం) కూల్చకుండా ఉండాలంటే నాగార్జున కోడల్ని కేటీఆర్ తన ఫామ్ హౌస్‌కి సెక్స్‌లో భాగస్వామ్యం కోసం పంపమని అడిగితే నాగార్జున, నాగచైతన్యలు సమంతను కేటీఆర్ దగ్గరకు వెళ్లాలని ఒత్తిడి చేయటం వల్లనే విడాకులు తీసుకుందని, ఇదంతా నాగార్జున తన ఆస్తులు కాపాడుకునేందుకు సమంతను బలి చేయడానికే అని మంత్రి కొండా సురేఖ మాటల్లో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు అర్థమయ్యింది. ఇది కేవలం సమంత విషయం మాత్రమే కాదు.. తెలుగు ఇండస్ట్రీలో జరుగుతున్న మహిళా అత్యాచారం అని తెలుసుకోవాలి. ప్రస్తుతం మలయాళ పరిశ్రమలో మీటూ మీద సీరియస్ వ్యవహారం నడుస్తుంది. ఆ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజీనామా చేశారు. తమిళనాట ఇదే విషయం సర్వత్రా జరుగుతోంది. అక్కడ పురుష నటుల మీద కేసులు నమోదయ్యాయి. తెలుగు సినిమా పరిశ్రమలో పేరుకుపోయిన ఈ జాడ్యాన్ని వదిలించాలి. మా అసోసియేషన్‌ను కదిలించాలి. చాలా విషపు పురుగులు జరజర పాక్కుంటూ బయటపడతాయి. ఈ సందర్భంలో సమంత చాలా హుందాగా, మెచ్యూర్డ్ స్టేట్‌మెంట్ ఇవ్వటం ఆమె ప్రజ్ఞకు నిదర్శనం. ఎక్కడైనా సగటు స్త్రీనే కార్నర్ చేసే పితృస్వామ్య రాజకీయాలు మనవి. సమంత విడాకులకు కారణం ఏమిటో కొండా సురేఖ అప్పుడే ఎందుకు బయటపెట్టలేదు? ఆమె మేలు కోరేవాళ్లయితే ఫోన్ ట్యాపింగ్ బయటకు వచ్చినప్పుడే మాట్లాడివుండాలి కదా?




ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న. మదర్ థెరీస్సా చెప్పిన ఈ ప్రోవర్బ్ ఎంత పాపులరో తెలిసిందే. అయితే, ఒక వ్యక్తి.. ఒక కుటుంబం ఒంటరైనప్పుడు థెరీస్సా మాటల స్పిరిట్‌తో కనుక సమాజం పనిచేస్తే.. మన కంటికి కనిపించని దైవత్వాన్ని మించిన మానవత్వాన్ని ఆవిష్కరించొచ్చు. కనిపించని దైవత్వం కన్నా.. కనిపించే మానవత్వమే మిన్న అనిపించొచ్చు. అదిగో అలా చేశారు కనుకే.. ఆ కేరళ సమాజపు స్టోరీ ఓసారి చెప్పుకోవాలి.

*అడవి పక్షులకెవ్వడాహారమిచ్చెను.. మృగజాతికెవ్వడు మేతబెట్టె.. వనచరాదులకెవ్వడు భోజనమిప్పించె.. చెట్లకెవ్వడు నీళ్లు చేదిపోసె.. స్త్రీల గర్భంబున శిశువునెవ్వడు పెంచె.. ఫణులకెవ్వడు బోసె బరగ విషము.. మధుపాళికెవ్వడు మకరంద మొనరించె.. పసులకెవ్వడొసగె బచ్చిపూరి అంటూ.. జీవకోట్లను పోషింప నీవెగాని.. వేరొకడు లేడయా వెదికి చూడ అంటాడు శేషప్ప.*

మార్కండేయుడిలా యమపాశం పడి మరణం దాకా వెళ్లాక కూడా.. విధిరాత బాగుంటే ఆ యముడైనా వెనక్కి తిరిగి వెళ్లాల్సిందే! కొండలోయల్లో తీసుకెళ్లి పడేసినా ప్రహ్లాదుడిలా తిరిగి రావాల్సిందే!! అలా మరణం అంచులను తాకిన అబ్దుల్ రహీమ్ కథే ఇది.

# శేషప్ప పద్యాన్ని గుర్తు చేసే కేరళ కథ!

అబ్దుల్ రహీమ్.. మొన్నీమధ్య వచ్చిన గోట్ లైఫ్.. తెలుగులో ఆడుజీవితం సినిమాలోలాగే.. ఎడారి దేశాల బాట పట్టిన ఓ వలసజీవి. కేరళ కోజికోడ్‌కు చెందిన రహీమ్.. 2006లో సౌదీకి వెళ్లాడు. అక్కడ ఓ కుటుంబానికి సంబంధించిన కారు డ్రైవర్‌గా పని చేసేందుకు కుదిరాడు. చాలామంది కంటే లైఫ్ బాగానే నడుస్తోంది. అయితే, తన యజమానికి ఓ 15 ఏళ్ల వికలాంగ బాలుడున్నాడు. రహీమ్ డ్రైవర్‌గానే కాకుండా.. ఆ బాలుడి సంరక్షకుడిగా కూడా పని చేయాల్సి వచ్చేది.



అలా ఓరోజు రహీమ్.. ఆ వికలాంగ బాలుడిని తీసుకుని కారులో వెళ్తున్నప్పుడు జరిగిన ప్రమాదంలో బాలుడు మృతిచెందాడు. వికలాంగుడైన ఆ బాలుడి ఆరోగ్యం అంతంతమాత్రంగానే ఉండటంతో ఆ బాలుడి చేయికి ఓ మెడికల్ డివైజ్‌ను అమర్చారు. దాని ద్వారానే అతడి శ్వాసకోశ ప్రక్రియకు ఇబ్బంది లేకుండా అతడు జీవించేవాడు. ఓ చోట సిగ్నల్ పడింది. రెడ్‌లైట్ సిగ్నల్ జంప్ చేయమని బాలుడు అడిగాడన్నది డ్రైవర్ రహీమ్ చెప్పే మాట. ఆ క్రమంలోనే బాలుడికీ, తనకు చిన్నగా గొడవ మొదలై.. తన చేయి.. బాలుడి చేయికున్న మెడికల్ డివైజ్‌కు తాకి.. ఆ బాలుడు గాయపడి అక్కడికక్కడే శ్వాసందక మరణించాడని డ్రైవర్ కోర్ట్ ముందు వెల్లడించాడు.

తమ బాలుడి మరణానికి రహీమే కారణమని, ఆ హంతకుణ్ని వదులొద్దంటూ బాలుడి తల్లిదండ్రులు కోర్టుకెక్కడంతో వాదనలు కొనసాగాయి. కింది కోర్టుల్లో తనకు న్యాయం జరక్కపోవడంతో రహీమ్ ఎలాగోలా సౌదీలో తనకున్న స్నేహితుల సాయంతో పైకోర్టుకు వెళ్లినా లాభం లేకపోయింది. అలా పదహారేళ్ల పాటు ఉద్దేశపూర్వకంగా చేయని పాపానికి పశ్చాత్తాప్పడుతూ.. మరోవైపు కుటుంబ సభ్యులకు తెలిస్తే ఎంత వేదన అనుభవిస్తారోనన్న బాధతో.. భూమ్మీదే నరకాన్ని చూశాడు రహీమ్. అంత నరకప్రాయమైన బతుకనుభవించాకైనా.. తనకు ప్రాయశ్చిత్తం లభించకపోతుందానని రహీమ్‌లో ఎక్కడో ఓ మూల ఓ చిన్న ఆశ కూడా కనిపించేది. కానీ, 2018లో అక్కడి సుప్రీం కోర్ట్ మరణశిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. 2022, ఏప్రిల్ 16 మరణశిక్షకు తేదీని కూడా ప్రకటించింది.

ఈ విషయం కోజీకోడ్‌లోని అబ్దుల్ రహీమ్ కుటుంబీకులకు ఎప్పుడో గానీ తెలియలేదు. మరోవైపు కటిక దరిద్రం. అందుకే రహీమ్ సౌదీ బాటపట్టింది. ఈ క్రమంలో ఏంచేయాలో రహీమ్ కుటుంబ సభ్యులకు దిక్కు తోచలేదు. అదిగో, ఇక్కడే రహీమ్ జీవితకథ.. ఊహించని మలుపు తిరిగింది. శేషప్ప చెప్పినట్టు అడవి పక్షులకెవ్వడాహారమిచ్చెనన్నట్టుగా.. తమకు బంధుత్వముందా, తోడబుట్టినవారా, కన్నపేగా, స్నేహితుడా, కాదా అన్నవేవీ చూడకుండా.. ఇరుగుపొరుగువారు కలిసిమెలిసి ఎలా ఉండాలో ఓ స్ఫూర్తి నింపేవిధంగా.. రహీమ్ చుట్టుపక్కల సమాజం స్పందించింది. రహీమ్‌ను మరణశిక్ష నుంచి తప్పించేందుకు ఏం చేయగలమో చర్చించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసుకుంది.

ఆ కమిటీలోని సభ్యులు కొందరు సౌదీలోని బాధిత కుటుంబ సభ్యుల్ని కలిశారు. వేడుకున్నారు. మొత్తంగా 34 కోట్ల రూపాయలు.. అంటే 15 మిలియన్ సౌదీ రియాల్స్ రూపంలో డబ్బు డిమాండ్ చేసింది ఆ కుటుంబం. లక్షో, రెండు లక్షలో అంటే సర్దొచ్చుగానీ.. ఏకంగా 34 కోట్లంటే.. ఆ కమిటీలో ఉన్నవారైనా.. చుట్టుపక్కల సమాజమైనా పెద్దగా కోటీశ్వరులేం కాదు. కానీ, ఐకమత్యం పని చేసింది. అందుకు క్రౌడ్ ఫండింగ్ ఆప్షన్ వారికి ఆసరా అయింది. ఏకంగా సోషల్ మీడియాను వీలైనంతగా ఉపయోగించుకుని.. సేవ్ అబ్దుల్ రహీమ్ యాష్ ట్యాగ్‌తో పాటు.. ఏకంగా ఒక యాప్‌నే క్రియేట్ చేసి ఫండ్స్ కలెక్ట్ చేశారు.

అలా రెయిజ్ చేసిన ఫండ్స్‌ను సేకరించి.. మరణశిక్ష కంటే ముందే ఆ కుటుంబాన్ని సంప్రదించి డబ్బందజేశారు. అలా సదరు బాధిత కుటుంబ క్షమాభిక్షతో.. కోర్ట్ మరణశిక్షను రద్దు చేయడంతో.. మరణం అంచుల వరకూ వెళ్లిన అబ్దుల్ రహీమ్ మళ్లీ కోజీకోడ్‌లోని తన కుటుంబాన్ని చూసుకోగలిగాడు.

రహీమ్‌ను మళ్లీ చూస్తామనుకోలేని ఆ కుటుంబీకుల ఆనందభాష్పాలతో ఆ పరిసరాల్లో ఒక ఉద్వేగ వాతావరణం కనిపించింది.

మొత్తంగా సమాజం సంఘటితంగా ఉంటే.. మానవత్వం పరిమళిస్తే.. ఎంత ఆరోగ్యకమైన సమాజాన్ని తయారు చేసుకోవచ్చో.. ఒకరికొకరు అండగా ఎలా నిలబడవచ్చో.. అందుకు, అబ్దుల్ రహీమ్ కథ ఓ ఉదాహరణగా నిల్చింది.

- రమణ కొంటికర్ల



తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో టెలివిజన్‌షోలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్న మేఘాశుక్లా ఫోటోషూట్‌లతో వెర్రెక్కిస్తోంది. బుల్లితెరపై కూడా తన అందచందాలతో అలరించే మేఘా తనకంటూ ప్రత్యేకంగా ఒక ఫ్యాన్స్‌బేస్‌ను కలిగి ఉందంటే ఆమె పాపులారిటీ ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. ఇదే ఫాలోయింగ్‌ను వెండితెరపై కూడా కలిగి ఉండాలని ఆమె ఆరాటపడుతందోఇ. ముఖ్యంగా వెండితెరపై మెరుపులు మెరిపించాలని తహతహలాడుతున్న మేఘా అందుకు అనుగుణంగా దర్శకులను ఆకర్షించేందుకు పలు ఫోటోషూట్లలో పాల్గొంటోంది. దీనిలో భాగంగా బ్లూడ్రెస్‌తో తన ఎద అందాలను కనిపించే విధంగా పాల్గొనే ఫోటోషూట్ ప్రస్తుతం వైరలవుతోంది.

# నటాషా ఒంపుల్ సొంపుల్

పూల్‌సైడ్ పార్టీల్లో చెలరేగిపో వడం నటాషా స్టాంకోవిక్‌కి కొత్తేమీ కాదు. హార్థిక్ పాండ్యాతో ప్రేమాయణానికి ముందు ఈ బ్యూటీ హిందీ చిత్రసీమ, బుల్లితెర అనుబంధంతో అప్పట్లోనే రెచ్చిపోయేది. ఇక పెళ్లి తర్వాత నటా షా స్టాంకో విక్ కొంత ప్రయివేట్ లైఫ్‌ని స్తబ్ధుగా గడిపేసింది కానీ, ఇప్పుడు మరోసారి తిరిగి చెలరేగి పోతోందని తాజాగా విడుదలైన సోషల్ మీడియా ఫోటోలు వీడియోలు చెబుతున్నాయి. తాజాగా పూల్‌సైడ్ ట్రీట్‌కి సంబంధించిన ఫోటోలు, వీడియోలు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. హార్థిక్ పాండ్యా నుంచి విడిపోయిన తర్వాత నటాషా పూర్తిగా క్రైసిస్ లో పడిందన్న వాదనకు ఇది చెక్ పెడుతోంది. నటాషా ఫుల్ స్వింగ్ లో ఉంది. పూర్తిగా చిల్లింగ్ గా కనిపించింది. ఒంటరిగా ఉన్నా కానీ, తన ప్రయివేట్ లైఫ్ ని నచ్చినట్టు ఎంజాయ్ చేస్తోంది. ప్రస్తుతం నటాషా పూల్ సైడ్ ట్రీట్ కి సంబంధించిన ప్రత్యేక ఫోటోలను యువతరం అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. నటాషా ఒంపు సొంపుల విందు కళ్ల ముందు సాక్ష్యాత్కరించగా, దీనిపై అభిమానుల నుంచి ఘాటైన కామెంట్లు వచ్చి పడుతున్నాయ్. నటాషా టూ హాట్ గా ఉందంటూ పలువురు కామెంట్ చేస్తున్నారు. క్రికెటర్ హార్థిక్ పాండ్యా నుంచి విడిపోయిన నటాషా, ఇటీవలే వారి కుమారుడు అగస్త్యను హార్థిక్ చెంత విడిచి వెళ్లిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి బీచ్ సైడ్ వెకేషన్‌ని నటాషా ఒక రేంజులో ఎంజాయ్ చేస్తోంది.

- తుపాకి.కామ్ సౌజన్యంతో...



# సినిమా వాళ్ల జాతకమే అంత!!




**"సినిమా ఇండస్ట్రీలో లం..లు లేరా?" అంటాడు లైవ్ డిబేట్ లో ఓ జర్నలిస్టు.**

**ముఖ్యమంత్రి అయ్యాక తనతో ములాఖాత్ జరపలేదని, ఆ ఈగోతో టికెట్ రేట్లని అడ్డుపెట్టుకొని ఓ ఆట ఆడుకొన్నాడో శాడిస్టు సీఎం.**

**తమ పార్టీని వ్యతిరేకించే హీరో సినిమా వస్తే ప్రభుత్వ ఉద్యోగులతో టికెట్లు అమ్మించాడో మంత్రి.**

**సినిమా వసూళ్లెంతో చెప్పడానికి ఓ ప్రెస్ మీట్ పెట్టి విలువైన ప్రజా ధనాన్నీ, ప్రజా సమయాన్నీ వృధా చేశాడు మరో మంత్రి.**

**ఇప్పుడు తన ప్రత్యర్థిని కార్నర్ చేయబోయి.. సినిమాల్నే నమ్ముకొని బతుకుతున్న ఓ కుటుంబ గౌరవాన్ని మంటకలపాలని చూసిందో మహిళా మినిస్టర్!**

సినిమావాళ్ల జీవితాలు అద్దాల మేడలు. పైకి అందంగా కనిపిస్తాయి. కానీ ఎప్పుడు భళ్లుమంటాయో ఎవరికీ తెలీదు. ఒక్క రాయే కదా విసిరేద్దాం అనుకొంటారంతే. ఆ చిన్న గులకరాయె అందమైన ఆ కుటీరాన్ని చిన్నాభిన్నం చేస్తుంటుంది. రాజకీయం ఓ దుర్మార్గమైన క్రీడ. బలమైన ఇష్యూ ఏదో నడుస్తున్నప్పుడు ఆ సమస్యని సైడ్ ట్రాక్ పట్టించడానికి ఏదో ఒకటి కావాలి. ఆ ఒకటి. 'సినిమా' అవ్వడం సినిమావాళ్ల దురదృష్టం. సడన్‌గా సినిమా వాళ్లపై ఐటీ దాడులు జరుగుతాయి. సడన్‌గా డ్రగ్స్ కేసు తవ్వి తీస్తారు. సడన్‌గా.. ఇలా అక్రమ సంబంధాల గుట్టు రట్టవుతుంది. ఇదంతా ఎందుకు? అప్పటివరకూ భగ్గుమంటున్న ఓ ప్రధానమైన సమస్య సైడ్ ట్రాక్ పట్టడానికి. ప్రతీసారీ.. టార్గెట్ సినిమా వాళ్లే. సినిమా వాళ్ల గురించి చెబితేనే కదా, జనం కాస్త ఆసక్తి చూపిస్తారు. నిజమేనేమో అని నమ్మేస్తారు. నాలుగైదు రోజులు దాని గురించి మాట్లాడుకొంటే చాలు. పాత విషయాలు మర్చిపోతారు. ఈ నాలుగు రోజుల్లో ఆ కుటుంబాలు ఎంత నలిగిపోయినా, ఇంకెంత నరకయాతన పడినా ఓకే! సినిమావాళ్లని రాజకీయ నాయకులు వాడుకొన్నంత ఎవరూ వాడుకోరు. వాళ్ల ప్రచారానికి కావాలి. పార్టీ ప్రమోషన్లకు కావాలి. ఏదైనా ఈవెంట్లు జరుగుతున్నప్పుడు పిలవగానే రావాలి. రాష్ట్రానికి ఏదైనా అవసరం ఏర్పడినప్పుడు ధారాళంగా విరాళాలు ఇవ్వాలి. గవర్నమెంట్లు యాడ్లలో నటించేయాలి.. ఇలా చాలా చేయాలి. దాంతో పాటు ఓ మాట అన్నా పడాలి. లంజతనం, రంకుతనం అంటగట్టిగా అంటించుకోవాలి. ఇది సినిమా వాళ్ల జాతకం. ఇవన్నీ చేసినా కూడా.. రాజకీయ నాయకులు, ప్రభుత్వాల దయా దాక్షిణ్యాలపై బతకాలి. కొత్త సినిమా వస్తుందంటే టికెట్ రేట్లు పెంచమని అడుక్కొంటూ ఉండాలి. వాళ్ల కాళ్లకు పొర్లి పొర్లి దండాలు పెడుతుండాలి.. ఏం జాతకమో ఇది! తెలంగాణలో హైడ్రా ప్రధానమైన టాపిక్ అయిపోయింది. దాని గురించే విపరీతమైన చర్చ నడుస్తోంది. ఈ చర్చకు కొన్ని రోజులు సమంత వ్యవహారం పక్కదోవ పట్టిస్తుంది. జనాలు ఎప్పటిలా పాతవన్నీ మర్చిపోయి.. దీని గురించే మాట్లాడుకొంటారు. అది చాలు. ఆపరేషన్ సక్సెస్. ఈ క్రమంలో ఎంత మంది పేషెంట్లు పోయినా డోన్ట్ కేర్! ఈసారి పావు సమంత, అక్కినేని కుటుంబం. అంతే. కాస్తలో కాస్త ఆనందించాల్సిందేమిటంటే.. సమంతపై చేసిన ఈ దారుణమైన వ్యాఖ్యల్ని చిత్రసీమ తిప్పి కొట్టింది. సమంతతోపాటు అక్కినేని కుటుంబానికి అండగా నిలిచింది. "ఇలా మాట్లాడితే ఏమవుతుంది, ఆ పర్యావసానాలేంటి" అని రాజకీయంగా లెక్కలేసుకోకుండా.. ధైర్యంగా స్పందించింది. ఈ ఐకమత్యం వర్ధిల్లాలి. సమంత ఇష్యూలోనే కాదు. ఇకపై సొంత లాభం కోసం చిత్రసీమని ఎవరు టార్గెట్ చేసినా ఇంతే ధీటుగా స్పందించాలి. ఎవరి గురించైనా ఇలా టైమ్‌పాస్ గాసిప్ స్టేట్‌మెంట్లు పాస్ చేయాలనుకొనేవాళ్ల వెన్నులో ఒణుకు పుట్టేలా.. గర్జించాలి. 'మా జోలికి వస్తే ఊరుకోం' అంటూ ఓ బలమైన సంకేతం పంపాలి. అందుకోసం ఏం చేయాలో చిత్రసీమ ఇప్పుడే ఆలోచించాలి.

– తెలుగు 360.కామ్ సౌజన్యంతో..




వీడిన తమిళనాడు బిఎస్పీ అధ్యక్షుడి మర్డర్ మిస్టరీ

పాత పగలు, రియల్ ఎస్టేట్, రాజకీయాలు.. ఒక హత్య, మూడు కారణాలు

స్వచ్ఛందంగా లొంగిపోతున్న నిందితులు!

# ఆర్మ్‌స్ట్రాంగ్‌ను చంపిందెవరు?



(దుప్పల రవికుమార్)

తమిళనాడు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్మ్‌స్ట్రాంగ్ జులై 5న హత్యకు గురయ్యారు. తాను కొత్తగా కడుతోన్న ఇంటివద్ద ఆయనపై ఆరుగురు యువకులు చేసిన దాడిలో ఆర్మ్‌స్ట్రాంగ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో రెండు గంటలలో అన్నానగర్‌లోని కె4 పోలీస్ స్టేషన్‌లో 8 మంది యువకులు తామే ఈ హత్య చేసినట్లు అంగీకరించి లొంగిపోయారు. కాని ప్రజల నుంచి, పౌరసంఘాల నుంచి, రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఒత్తిడి వల్ల తమిళనాడు ప్రభుత్వం ఈ కేసులో లోతుగా విచారణ జరపమని పోలీసులను ఆదేశించింది. అయితే కేసును పరిశోధిస్తున్న కొద్దీ తెలుస్తోన్న కొత్త విషయాలు పోలీసులను విస్మయానికి గురిచేస్తున్నాయి. చాలా శక్తిమంతమైన నాయకుడిగా ఎదిగిన ఆర్మ్‌స్ట్రాంగ్ 45 సంవత్సరాలకే శత్రువులను పెంచుకుంటూ పోయారు. పాత కక్షలు, రియల్ ఎస్టేట్, రాజకీయాలు చుట్టుముట్టి అతడిని తుదముట్టించేలా చేసాయి. 90 రోజుల పాటు తాము చేసిన దర్యాప్తు మేరకు ఒక 5వేల పేజీల ఛార్జిషీటును తమిళనాడు పోలీసులు అక్టోబరు 3న అందజేసారు. నిందితులుగా నాగేంద్రన్ ఎ1గాను, 'సాంబో' సెంథిల్ ఎ2గాను, అశ్వథామన్ ఎ3గాను పేర్కొంటూ, మరో 28 మందిని ఇందులో చేర్చారు. వీరిలో ఒకడు పోలీసు ఎదురుకాల్పులలో చనిపోయాడు. పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితులు పాతపగలే సాకుగా చూపితే, పోలీసులు మాత్రం మూడు గ్యాంగులు మూడు వేర్వేరు కారణాలతో హత్యకు ప్లాన్ చేసారని చెప్తున్నారు.

## మొదటి ప్రేరణ: పగ

జులై 5, 2024 సమయం: సాయంత్రం 7.15. ఆర్మ్‌స్ట్రాంగ్ కొత్త ఇంటి పని పర్యవేక్షిస్తుండగా ఫుడ్ డెలివరీ బాయ్స్‌గా వచ్చిన ఆగంతకులు 40 సెకండ్లలో ఆయన నేలకొరిగిపోయేట్టు దాడి చేసారు. చెన్నై పోలీసులు విడుదల చేసిన సిసిటివి ఫుటేజ్ వారందరినీ స్పష్టంగా చూపించింది. ప్రధాన నిందితుడిగా పొన్నయి బాలు తేలాడు. అతడు ఏడాది కిందట పట్టినంబాక్కంలో హత్య గావించబడ్డ ఆర్కాట్ సురేష్ సోదరుడు. సురేష్ మీద రెండు మర్డర్ కేసులతో పాటు 30 క్రిమినల్ కేసులతో రౌడీ షీట్ ఉంది. ఈ సురేష్ హత్యలో ఆర్మ్‌స్ట్రాంగ్ పాత్ర ఉందనే అనుమానంతోనే ఈ హత్య చేసినట్టు లొంగిపోయిన వ్యక్తులు చెప్పారు. కాని, సురేష్ హత్యలో ఆర్మ్‌స్ట్రాంగ్ పాత్ర లేనట్టు పోలీసులు తేల్చారు. పొన్నయి బాలుతో పాటు, సురేష్ బావమరిది అడ్వొకేట్ అరుల్, తిరువెంకటం, రాము, సెల్వరాజ్, మనివన్నన్, తిరుమలై, సంతోష్‌లు లొంగిపోయారు. తిరువెంగడం ఒక్కడే తెలుగు చెట్టియార్ కులానికి చెందినవాడు, మిగిలిన వారంతా కురవార్ కులానికి చెందిన ఎస్టీలు. సాధారణంగా ఇలాంటి కేసులలో నిందితులు కోర్టుముందు లొంగిపోతారు. ఇందుకు భిన్నంగా పోలీసుల ఎదుట లొంగిపోవడంతో పాటు వీరందరూ ఇచ్చిన స్టేట్‌మెంట్లు అచ్చుగుద్దినట్టు ఒకేలా ఉన్నాయి. ఒకే విషయాన్ని అందరూ తిప్పి తిప్పి చెప్పడం కొన్ని అనుమానాలకు తావిస్తోంది. తమ నాయకుడు పొన్నయి బాలు అని అందరూ చెప్పారు.

అయితే పోలీసుల విచారణలో తేలిందేమంటే పొన్నయి బాలుకు అంత సీన్ లేదని. హత్యను చాకచాక్యంగా చేసే తెలివితేటలు గాని, అందరినీ కలగలిపేంత డబ్బుగానీ అతడి వద్ద లేవని తేల్చారు. అప్పుడు కదిపిన డొంకకు తగిలిన తీగ అడ్వకేట్ అరుల్. ఈ హత్యకు పథకం, ప్రణాళిక రచించింది, నిధులు సమకూర్చింది ఈ అరుల్. పోలీసు విచారణలో తనకు ఆర్థిక సాయం హరిహరన్ అందించాడని వెల్లడించాడు. తమిళ మానిల కాంగ్రెస్ నేత జికె వాసన్ అనుచరుడు ఈ హరిహరన్. ఇతను బయటపెట్టిన పేరు 'సాంబో' సెంథిల్.

## రెండవ ప్రేరణ: రియల్ ఎస్టేట్ పగలు

చెన్నై ఉత్తర భాగమంతా రాజకీయంగా ఆర్మ్‌స్ట్రాంగ్‌కు మంచి పలుకుబడి ఉంది. రాజకీయ పలుకుబడితో పాటు రియల్ ఎస్టేట్ పెత్తనం కూడా చెన్నైతో పాటు ఉత్తర తమిళనాడు అంతా ఆర్మ్‌స్ట్రాంగ్ విస్తరించాడు. ఈ క్రమంలో 'సాంబో' సెంథిల్ ఒక కొరకరాని కొయ్యగా మారాడు. తూత్తుకూడిలో ప్రాబల్య మైన నాదర్ కులానికి చెందిన సెంథిల్, రియల్ ఎస్టేట్ దందాలోకి రాక ముందు న్యాయవాది. కాని మూడు దశాబ్దాల కిందట రౌడీయిజం లోకి ప్రవేశించాడు. గడిచిన రెండు దశాబ్దాలుగా అతడిని చూసిన వారు లేరు. అండర్‌గ్రౌండ్ నుంచే గత ఇరవై ఏళ్లుగా దందాలు చేస్తు న్నాడు. మూడు మర్డర్ కేసులు ఫైలయ్యాయి. పోలీసులు ఇంతవరకూ పట్టుకోలేకపోయారు.

## మూడో ప్రేరణ: రాజకీయాలు

జులై 20న జరిగిన ఒక స్మారక సభలో మాట్లాడుతూ ప్రముఖ సినీ దర్శకుడు పా.రంజిత్, 'ఆర్మ్‌స్ట్రాంగ్ అన్న అనుమతి లేకుండా చెన్నయిలో చీమ కూడా ఎవరినీ కుట్టదు' అని విలపించాడు. అంత పలుకుబడి కొద్దికాలంలోనే ఆర్మ్‌స్ట్రాంగ్ సంపాదించడం విశేషమే. ఉత్తర చెన్నయిలో రాజకీయ ఆధిపత్యం సాధించాలంటే, ఇక్కడి దళితులను సమీకరించాలి. ఆ పని ఆర్మ్‌స్ట్రాంగ్ చేయగలిగాడు. అందుకే అతడిని నిర్మూలించడం ద్వారా ఆ స్థానంలోకి రావాలనుకున్నవారే ఈ హత్య చేసివుండాలి అని బిఎస్పి రాష్ట్ర పార్టీ నాయకత్వం ఆరోపించింది. ఈ హత్య అటు డిఎంకె ప్రభుత్వాన్ని, ఇటు పోలీసులను ముప్పతిప్పలు పెడుతుందని ఊహించలేదు. గ్యాంగ్‌వార్ ఖాతాలో ఈ హత్య పడేద్దామనుకున్న వారికి, ప్రజల నుంచి, ఇతర పార్టీల నుంచి ఇంత మద్దతు వస్తుందని ఊహించలేకపోయారని వారు ఫిర్యాదు చేస్తున్నారు. పోలీసులు దీనిని ఖండించారు. పొన్నయి బాలు, అరుల్‌ల విచారణ తర్వాత పోలీసులు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎన్. అశ్వథామన్‌ను అరెస్టు చేసారు. రోయపురంలో షెడ్యూల్డ్ కులానికి చెందిన నాగేంద్రన్ కుమారుడు ఈ అశ్వథామన్. ఎఐఎడిఎంకె శాసనసభ సభ్యుడు స్టాన్లీ షన్ముగం హత్య కేసులో గత ఇరవై ఏడేళ్లుగా జైలులోనే ఉన్నాడు నాగేంద్రన్. జైలు నుంచే ఆప రేట్ చేస్తున్న నాగేంద్రన్ గత ఏడాది డిసెంబరులో పెరోల్ మీద బయటకు వచ్చినపుడు ఈ హత్యకు స్కెచ్ వేసాడని పోలీసుల ఆరోపణ. పోలీసుల ఎదుట లొంగిపోయిన నింది తులతో సమావేశాలకు సంబంధించిన సాక్ష్యాలు తమకు దొరికాయని పోలీసులు చెప్తున్నారు. తన కొడుకు అశ్వథామన్‌ను ఎంపిగా చూడాలని నాగేంద్రన్ కోరిక. అది నెరవే రకుండా అశ్వను అనేక కేసులలో ఆర్మ్‌స్ట్రాంగ్ ఇరికించాడని అతడిపై కోపం పెంచుకున్నాడని పోలీసుల వాదన.



దీనిని కట్టుకథగా తమిళనాడు బిఎస్పి శ్రేణులు కొట్టిపారేస్తున్నాయి. వారు తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, శ్రీపెరంబదూర్ శాసనసభ్యుడు సెల్వపెరున్‌తాగైపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇంతవరకూ పోలీసులు అతడిని ప్రశ్నించకపోవడంపై పెదవి విరుస్తున్నారు. అయితే వీరి వాదనలకు సంబంధించిన అనుమానాలే తప్ప సాక్ష్యాలు లేకపోవడంతో పోలీసులను ప్రశ్నించలేకపోతున్నారు. అయితే ఆర్మ్‌స్ట్రాంగ్‌ను అభిమానించే ప్రజాసంఘాలు, పోలీసులు తమ ఛార్జిషీటులో ఇలా లెక్కకుమించి నిందితులను చేర్చడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# 6న 'ఉద్దానం కిడ్నీ విషాదాలు' ఆవిష్కరణ

(సత్యంన్యూస్, పలాస)

ప్రసిద్ధ కవులు. రచయితల రచనలతో కూడిన 'ఉద్దానం కిడ్నీ విషాదాలు' నూతన పుస్తకావిష్కరణ సభ ఈ నెల ఆరో తేదీన పలాస మండల పరిషత్ సమావేశ భవనంలో జరుగుతుందని గిడుగు రామ్మూర్తి తెలుగు భాష, జానపద కళాపీఠం అధ్యక్షుడు బద్రి కూర్మారావు, కళింగసీమ సాహిత్య సంస్థ కార్యదర్శి బెందాళం కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. దశాబ్దాలుగా ఉద్దాన ప్రాంత ప్రజలను కబలిస్తూ, వందలాది మంది ప్రజల ప్రాణాలను హరిస్తున్న కిడ్నీ వ్యాధిపై పలువురు కవులు, రచయితలు, సామాజికవేత్తలు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాసంఘాల నాయకులు, పాత్రికేయులు సాగించిన సమరానికి అక్షరూపాన్నిస్తూ రెండు సాహిత్య సంస్థలు సంయుక్తంగా ప్రచురించిన ఈ పుస్తకావిష్కరణ సభకు కళింగసీమ సాహిత్య సంస్థ అధ్యక్షుడు, కవి గాయకుడు సన్నశెట్టి రాజశేఖర్ అధ్యక్షత వహిస్తారని, పుస్తకావిష్కర్తగా, ముఖ్య అతిథిగా విశాఖ నుంచి ప్రొఫెసర్ కె.ఎస్.చలం పాల్గొంటారని అన్నారు. గౌరవ అతిథులుగా పలాస–కాశీబుగ్గ పురపాలక సంఘం చైర్మన్ బల్ల గిరిబాబు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం.మల్లేశ్వరరావు, డాక్టర్ తెప్పల ఆనంద్, డాక్టర్ డి.లక్ష్మీ ప్రసన్న, డాక్టర్ గౌరకల గిరిబాబు, డాక్టర్ వై.కృష్ణమూర్తి, డాక్టర్ మట్ట ఖగేశ్వరరావు, డాక్టర్ పి.దుర్గారావు పాల్గొంటున్నారని, కవి, రచయిత బమ్మిడి సుబ్బారావు పుస్తకాన్ని సమీక్షిస్తారని, ప్రత్యేక ఆహ్వానితులుగా వివిధ సంస్థల నాయకులు, రచయితలు, కవులు ఈ సభకు హాజరవుతారని వారు తెలిపారు. ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

# వరం స్కూల్ విద్యార్థులకు బహుమతులు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ నిర్వహించిన పోటీల్లో వరం స్కూల్ విద్యార్థులు డ్రాయింగ్‌లో విభాగంలో బహుమతులు అందుకున్నారు. ప్రథమ బహుమతి శంభాన హేమలత, రెండో బహుమతి సీహెచ్ దొరబాబు, మూడో బహుమతి, ఢిల్లేశ్వరి, ఎస్సే రైటింగ్ ప్రథమ బహుమతి జ్ఞాన ప్రసన్న, రెండో బహుమతి పూర్ణచందు, మూడో బహుమతి హేమ ఎమ్మెల్యే గొండు శంకర్, కమిషనర్ చేతుల మీదుగా అందుకున్నారు. విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చిన డ్రాయింగ్ మాస్టర్ ఎర్ర సత్యనారాయణ, బయాలజీ టీచర్ మానం శైలజను ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయిని పెంకి ఇంద్రామని అభినందించారు.



# కల్తీ నెయ్యిపై స్వతంత్ర సిట్ ఏర్పాటుకు సుప్రీం ఆదేశం




**న్యూఢిల్లీ:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వినియోగించారన్న ఆరోపణల అంశంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం దీనిని విచారించింది. ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిలో సీబీఐ నుంచి ఇద్దరు, ఏపీ ప్రభుత్వం తరపున ఇద్దరు పోలీసు అధికారులు, ఎఫ్ఎస్–ఎస్ఏఐ నుంచి ఒక సీనియర్ అధికారి సభ్యులుగా ఉండాలని సూచించింది. స్వతంత్ర సిట్ దర్యాప్తును సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షిస్తారని తెలిపింది. కోట్లాది భక్తుల విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు సుప్రీం కోర్టు పేర్కొంది. కోర్టులను రాజకీయ వేదికలుగా వినియోగించవద్దని వ్యాఖ్యానించింది.

అంతకుముందు కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన అభిప్రాయాన్ని సుప్రీంకోర్టుకు తెలిపారు. 'మొత్తం అంశాన్ని పరిశీలించాను. సిట్ సభ్యులపై ఎలాంటి సందేహాలు లేవు. వచ్చిన ఆరోపణల్లో నిజం ఉంటే ఆమోదయోగ్యం కాదు. తిరుమల శ్రీవారికి దేశవ్యాప్తంగా భక్తులున్నారు. సీనియర్ కేంద్ర అధికారి పర్యవేక్షణ ఉంటే మరింత విశ్వాసం పెరుగుతుంది' అని చెప్పారు. అనంతరం స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కోట్లమంది భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ వివాదంపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక విచారణ జరిపించాలని కోరుతూ.. మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి, వైకాపా ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, విక్రమ్‌సంపత్ అనే భక్తుడు, సుదర్శన్ టీవీ ఎడిటర్ సురేష్ ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్నే (సిట్) కొనసాగించాలా? లేదంటే ప్రత్యేక స్వతంత్ర దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేయాలా అన్న అంశంపై కేంద్రం తరపున అభిప్రాయం చెప్పాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు సూచించింది.

అనంతరం విచారణను గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు వాయిదా వేసింది. ఆ ప్రకారం 3.30కి ధర్మాసనం ముందు హాజరైన తుషార్ మెహతా తాను నాలుగో కోర్టులో మరో కేసు విచారణలో ఉన్నందున ఈ కేసు విచారణను శుక్రవారం ఉదయం 10.30కి తీసుకోవాలని ధర్మాసనానికి విన్నవించారు. ఆయన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ బీఆర్ గవాయి.. కల్తీ నెయ్యి వివాదం కేసును శుక్రవారం మొదటి నంబర్ కింద విచారించడానికి అంగీకరిస్తూ వాయిదా వేశారు.

SriAaKaSa
YOUR TRUSTED PARTNER IN THE DISTANCE EDUCATION SECTOR.
Join our Earn while Learn program and get a job within 40 days after joining.
LAST DATE: AUGUST-28
91330 06999 Courses 92466 36411
10th, Intermediate
BA (all groups), B.Com, BLiSc, B.SC (all groups),
BBA, BCA (with Market trending specialisations)
MA (all subjects), M. Com, MBA, MCA,
M. SC (All Subjects), MLiSc, M.Tech
Computer Applications, Cyber Security, Digital Marketing.
Hospital Management, Tourism Management

ఎం.ఇర్షాద్
USHA
ఆథరైజ్డ్ డీలర్స్
షాప్: 08942-229343
సెల్: 95731 43409
ఎ.కె. ఎంటర్‌ప్రైజెస్
ఉషా సెవింగ్ మిషన్స్, ఆఫీస్ ఫర్నిచర్..
అన్ని రకాల సెవింగ్ మిషిన్లు, ఫేషన్ మేకర్స్,
ఎంబ్రాయిడరీ మిషిన్లు, స్పేర్స్ హోల్‌సేల్
రాజా కాంప్లెక్స్, కరెంట్ ఆఫీసు ఎదురుగా,
జి.టి. రోడ్డు, శ్రీకాకుళం - 532 001

SAI OPTICIANS
సరస్వతి మహల్ ఎదురుగా, శ్రీకాకుళం
ప్రొప్రయిటర్: బి.రమణమూర్తి
సెల్: 94407 59739
బ్రాంచ్ ఆఫీస్: గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ రోడ్డు,
శ్రీకాకుళం, సెల్: 94407 59739

MNM
బెంగుళూర్ అయ్యంగార్
బేకరి
BSNL ఆఫీస్ ప్రక్కన, జి.టి. రోడ్డు, శ్రీకాకుళం
సెల్: 76759 18522

మెట్రో సోఫా వర్క్స్
అన్ని రకముల సోఫాలు, ఫర్నిచర్ మేనుఫేక్చర్స్ (హోల్‌సేల్ & రిటైల్)
షాపు నెంబరు 1, కొన్నవీధి, వన్‌వే ట్రాఫిక్ రోడ్డు,
మాధవ మోటార్స్ దరి, శ్రీకాకుళం
సెల్: 83094 81129

SSJ
శ్రీ స్వర్ణ జ్యూయలరీ
ప్రొ॥ వాళ్ళ కిరణ్‌కుమార్
99636 89666, 90009 07133
జి.టి. రోడ్డు, శ్రీకాకుళం
E-mail: sriswarnajewelleries@gmail.com

జై శ్రీమన్నారాయణ
శ్రీ క్రిష్ణ ఆన్‌లైన్ సర్వీసెస్
మావద్ద అన్ని రకముల జాబ్ అప్లికేషన్స్ ఆన్‌లైన్ చేయబడును.
సెల్: 93938 41308
రైల్వే రిజర్వేషన్లు, బస్ రిజర్వేషన్ సదుపాయం కలదు.

Siva Srinivasa
Sofa Emporium
Lade Chandra Sekhar Rao
Ph. No: 94401 21710
63053 35395, sekharlifestyle99@gmail.com
NEAR SURYA MAHAL THEATRE
WOMEN'S COLLEGE ROAD,
SRIKAKULAM - 532 001

# కళింగ కార్పొరేషన్ చైర్మన్‌గా మొదలవలస?

(మొదటిపేజీ తరువాయి)

కూడా గౌరవ వేతనం ఇచ్చే విధంగా నిబంధనలను తయారుచేసినట్టు భోగట్టా. ఉత్తరాంధ్రలో మాత్రమే ఉండే బీసీ తూర్పుకాపు కార్పొరేషన్ కోసం జిల్లా నుంచి విపరీతమైన పోటీ ఉంది. మరే కార్పొరేషన్‌కూ లేని విధంగా ఇక్కడ ఒక్క టీడీపీ నుంచే 56 దరఖాస్తులు టీడీపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లాయి. ఇదే సమయంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కాపులకు ప్రాతినిధ్యం వహిస్తున్నందున ఆయన పార్టీకి చెందినవారికే ఈ పదవి ఇవ్వాలన్న డిమాండ్ కూడా జిల్లాలో రోజురోజుకు పెరుగుతోంది. ఇక్కడ కాళింగులు, వెలమలతో సమానంగా కాపులు ఉండటం వల్ల గతంలో తూర్పుకాపు, వెలమ, కాళింగ కార్పొరేషన్ చైర్మన్లను వైకాపా ఈ జిల్లాకే ఇచ్చింది. ఇప్పుడు కూడా ఈ మూడు కార్పొరేషన్ చైర్మన్ పదవులను ఇక్కడే ఇస్తారని తెలుస్తుంది. ఇకపోతే జిల్లా సెంట్రల్ బ్యాంకు చైర్మన్‌గా తనకు అవకాశం కల్పించాలని జిల్లా పార్టీ మాజీ అధ్యక్షుడు చౌదరి బాబ్జీ కోరుతున్నారు. ఎర్రన్నాయుడు రాజకీయాలు చేసిన కాలం నుంచి ఆ కుటుంబంతో కలిసి రాజకీయ ప్రయాణం చేస్తున్న చౌదరి బాబ్జీ ఈ పదవిపై అనేక ఆశలు పెట్టుకున్నారు. ఈమేరకు రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు నుంచి కూడా ఆయనకు గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు తెలుగుదేశం వర్గాలు చెబుతున్నాయి. అయితే కుల సమీకరణాల రీత్యా ఇచ్ఛాపురంలో ఉన్న మేజర్ సామాజికవర్గానికి ఈ పోస్టు వెళుతుందన్న ప్రచారం కూడా జరుగుతోంది. చౌదరి బాబ్జీకి ఈ పదవి దక్కకపోతే ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవి ఇస్తారని చెబుతున్నారు. ఎందుకంటే.. ఇక్కడ పొత్తులో భాగంగా బీజేపీ అభ్యర్థిని గత ఎన్నికల్లో నిలిపారు. అయితే బాబ్జీ మాత్రం కేబినెట్ హోదా కలిగిన జిల్లాపరిషత్ చైర్మన్ పోస్టు చేసినందున డీసీసీబీ తనకు సబబుగా ఉంటుందన్న ఆలోచనలో ఉన్నారు. కాకపోతే బాబ్జీ ఎచ్చెర్ల నియోజకవర్గానికి చెందడం వల్ల శ్రీకాకుళం ఎంపీ సెగ్మెంట్‌లో అది లేకపోవడం పార్టీ వర్గాలు కొంత ఆలోచనలో పడినట్లు తెలుస్తుంది. ఎన్నికల ముందు పలాస నియోజకవర్గంలో టీడీపీ పిలుపు మేరకు టీడీపీలోకి వచ్చిన కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్‌ను కూడా ఈ పోస్టుల్లో అకామిడేట్ చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే.. తన సోదరుడు వైకాపా ఎమ్మెల్సీగా ఉంటూ టెక్కలి అసెంబ్లీ బరిలో నిల్చున్నప్పటికీ ఆయన పలాసలో టీడీపీ అభ్యర్థి గౌతు శిరీష గెలుపు కోసం పని చేశారు. అచ్చెన్నాయుడు సమక్షంలో పార్టీలో చేరినప్పుడే ఆయనకు నామినేటెడ్ పోస్టు ఇస్తారన్న అభయం వచ్చిందని పలాసలో అప్పట్లో చెప్పుకున్నారు. దువ్వాడ శ్రీకాంత్ పార్టీ వీడకుండా చూడాలని జగన్మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీ శ్రీనుకు సూచించినప్పుడు కూడా ఆయన ఇదే మాట జగన్‌కు చెప్పినట్టు తెలిసింది. ఇప్పుడు ఇదే పలాస నగరానికి చెందిన వజ్జ బాబూరావుకు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవి రావడంతో దువ్వాడ శ్రీకాంత్‌ను ఎక్కడ కూర్చోబెడతారన్న ప్రశ్న తలెత్తుతోంది. మరోవైపు డీసీఎంఎస్ కూడా కీలకమైన పోస్టే. దీనిని శ్రీకాకుళం నియోజకవర్గానికి చెందిన నేతతో భర్తీ చేస్తారని భోగట్టా. మిగిలిన నియోజకవర్గాల్లో బీజేపీ నాయకులు పొత్తు ధర్మాన్ని ఏ మేరకు పాటించారో తెలియదు గానీ శ్రీకాకుళం నియోజకవర్గంలో మాత్రం వైకాపా నుంచి బీజేపీలోకి వచ్చిన పైడి రాజారావు ఇక్కడ ఎమ్మెల్యే, ఎంపీ కోసం శక్తివంచన లేకుండా పని చేశారు. ధర్మాన ప్రసాదరావుకు అత్యంత దగ్గర కోటరీలో ఉంటూ కూడా దాన్ని కాదనుకొని వైకాపా మీద విరుచుకుపడ్డారు. అప్పటి వరకు తలో దిక్కుగా ఉన్న బీజేపీ నేతలంతా రాజారావు దూకుడుతో టీడీపీ కోసం గట్టిగా పని చేశారు. ఇప్పుడు అదే రాజారావుకు సుడా చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతున్నారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడును కూడా ఆ పార్టీ నేతలు కలిశారు. ఆయన సానుకూలంగానే స్పందించినట్లు చెబుతున్నారు. అయితే ఇదే పోస్టు కోసం టీడీపీలో ఉన్న జామి భీమశంకర్ కూడా దరఖాస్తు చేసుకున్నారు. ఎందుకంటే.. వైకాపా హయాంలో సుడా చైర్మన్‌గా ఆయన సామాజిక వర్గానికే చెందిన కోరాడ చంద్రభూషణ గుప్త భార్య పని చేయడంతో ఈసారి తనకూ కావాలని ఆయన కోరుతున్నారు. అయితే జామి భీమశంకర్‌కు సుడా చైర్మన్ పోస్టు కాకపోతే వర్సిటీ పాలకమండలి సభ్యుడిగా కూడా నియమించే అవకాశం ఉంది. ఎందుకంటే.. ఈయన విద్యాసంస్థలను నడుపుతున్నారు, గతంలో ఏయూ సిండికేట్ మెంబర్‌గా పని చేశారు. గడిచిన ఎన్నికల్లో అనేక మంది టీడీపీ నాయకులతో పోల్చుకుంటే బీజేపీ నాయకుడు పైడి రాజారావు పడిన కష్టమే ఎక్కువ. అయితే బీజేపీది జాతీయ విధానం కాబట్టి జిల్లాలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసినప్పుడు తమకు ఫలానా పోస్టు ఇవ్వాలి అని డిమాండ్ చేసే రాష్ట్రస్థాయి నాయకులు లేకపోవడమే ఇక్కడ మైనస్. మరోవైపు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న చాలామంది సుడా పీవో దగ్గర్నుంచి చైర్మన్ దగ్గర వరకు తమ మనుషుల్ని నియమించాలంటూ స్థానిక ఎమ్మెల్యే మీద ఒత్తిడి తెస్తున్నారు. ఇందులో గతంలో వైకాపాకు పని చేసిన రియల్టర్లు కూడా ఉండటం గమనార్హం. ప్రస్తుత నిబంధనల ప్రకారం సుడా అప్రూవల్ లేని లేఅవుట్లలో ప్లాట్లను విక్రయించడానికి ప్రభుత్వం అనుమతించడంలేదు. అటువంటి లేఅవుట్లు ఉంటే అక్కడ బోర్డులు పెట్టి మరీ కొనుగోలు చేయవద్దని హెచ్చరిస్తున్నారు. కానీ ఇంతకు క్రితమే అనేకమంది పంచాయతీ అప్రూవల్‌తో లేఅవుట్లు వేసి అడ్వాన్సులు కూడా తీసేసుకున్నారు. ఇప్పుడు వాటన్నింటికి క్లియరెన్స్ రావాలంటే సుడా చైర్మన్‌గా తమవాడు ఉండాలని పెద్ద ఎత్తున పైరవీలు చేస్తున్నారు. టీటీడీ చైర్మన్‌గా ఎవర్ని నియమించాలన్న దానిపై శుక్రవారం సాయంత్రానికి ఓ క్లారిటీ వచ్చే అవకాశం కనిపిస్తుంది. ఇక్కడ కూడా నాలుగు కులాలను పరిగణలోకి తీసుకున్నారు. క్షత్రియులకు ఇవ్వాలంటే రఘురామ కృష్ణంరాజుకు, రెడ్లకు ఇవ్వాలంటే అమర్నాథ్‌రెడ్డికి, కమ్మవారికి ఇవ్వాలంటే విజయవాడకు చెందిన మరో వ్యక్తి పేరు పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తుంది. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాత్రం ఆధ్యాత్మిక భావన కలిగి, అవసరమైతే టీటీడీ కోసం తన సొంత సొమ్మును ఖర్చుపెట్టే ఆధ్యాత్మికవేత్త ఉండాలని కోరుకుంటున్నారట. ఇదే ఖరారైతే చిత్తూరుకు చెందిన మరో నేతకు టీటీడీ చైర్మన్ పదవి దక్కవచ్చు. టీటీడీ బోర్డు మెంబరుగా కూన రవిని నియమిస్తామన్న సంకేతాలు పంపినా, ఆయన సున్నితంగా తిరస్కరించినట్టు భోగట్టా. ఆమదాలవలసలో ఉంటూ బోర్డుకు న్యాయం చేయలేనని ఆయన పేర్కొన్నట్టు తెలుస్తుంది. ఏది ఏమైనా మరో మూడు రోజుల్లో జిల్లాలో ప్రధాన పదవులు భర్తీ కానున్నాయి.

**అద్దెకొరకు**

**శ్రీకాకుళంలో డే అండ్ నైట్ జంక్షన్ వద్ద గల లయా ల్యాబ్ బిల్డింగ్‌లోని సెకండ్ ఫ్లోర్, థర్డ్ ఫ్లోర్ (22X150) కామన్ హాల్ మెడికల్ హోల్‌సేల్ షాపులకు గాని, డాక్టర్ ప్లాజాకు గాని, ఆఫీసులకు గాని అద్దెకు ఇవ్వబడును.**

- సంప్రదించగలరు -

**94403 72300, 98487 96626**

రాష్ట్రస్థాయికి వెళ్తున్న

# విద్యార్థులకు అభినందన



(సత్యంన్యూస్, ఎచ్చెర్ల)

సెప్టెంబర్ 29న శ్రీకాకుళంలో జరిగిన నేషనల్ యోగా ఆసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 18, అబౌ అండర్ 18 పోటీల్లో జిల్లాస్థాయి పోటీలకు సత్తా చాటిన ట్రిపుల్ ఐటీ విద్యార్థులను డైరెక్టర్ ఆచార్య బాలాజీ అభినందించారు. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ పీయూసీ విద్యార్థులు ఐదుగురు, ఇంజనీరింగ్ విద్యార్థులు ఐదుగురు రాష్ట్రస్థాయిలో ఈ నెల 5, 6 తేదీలో కర్నూలులో జరుగనున్న రాష్ట్రస్థాయి యోగా పోటీలకు అర్హత సాధించారు. పీయూసీ విద్యార్థినీ విద్యార్థులు 10 మంది, ఇంజనీరింగ్ విద్యార్థులు 10 మంది రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ కొర్ల మోహన్ కృష్ణచౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, వెల్ఫేర్ డీన్ గేదెల రవి, యోగా విభాగపతి డాక్టర్ ఈశ్వరరావు, యోగా అధ్యాపకులు అర్చన, ధనుంజయరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

శ్రీకాకుళం పట్టణంలోని నానుబాలవీధిలోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవాలయంలో దేవినవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బాలా త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారి దర్శనం ఇచ్చారు. సహస్ర పుష్పార్చన, ప్రత్యేక పూజ నిర్వహించామని ఆలయ ప్రధాన అర్చకులు ఆరవల్లి సూర్యనారాయణ శర్మ, ఫణి శర్మలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద మున్సిపల్ కార్మికులకు 108 చీరల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఊర్వశి సిల్క్స్ అధినేత దేవరశెట్టి ప్రదీప్, కాంచనలత దంపతుల సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఎంతోమంది పేదలకు ఉచితంగా బట్టలు పంపిణీ కార్యక్రమంలో వీరు ముందుంటారని, సామాజిక కార్యక్రమాలతో పాటు భక్తి కార్యక్రమాల్లో కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తారని సూర్యనారాయణ శర్మ తెలిపారు. ప్రతిరోజు అమ్మవారి దేవాలయంలో వివిధ రూపాలలో అమ్మవారి దర్శనంతో పాటు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బందితో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు

# సిక్కోలు విద్యార్థిని

(సత్యంన్యూస్, నరసన్నపేట)



జాతీయ స్థాయిలో ఢిల్లీలో జరగనున్న ఫుట్‌బాల్ పోటీలకు నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని పుష్పలత ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ పి.లత, పిఈటీ భోగేశ్‌కుమార్ గురువారం తెలిపారు. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె గెలుపొందిందని వివరించారు. ఢిల్లీ నోయిడాలో ఈ నెల 9 నుంచి 16వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలో పుష్పలత పాల్గొంటుందన్నారు. జాతీయ స్థాయి పోటీలకు శ్రీకాకుళం జిల్లా నుంచి ఎంపికైన పుష్పలతను అభినందించారు.

## దుర్గాలయంలో కుంకుమ పూజలు

(సత్యంన్యూస్, ఎచ్చెర్ల)



దేవీ నవరాత్రులను పురస్కరించుకొని కుంచాల కురమయ్యపేటలోని దుర్గాదేవి ఆలయంలో ఆలయ ధర్మకర్త బచ్చు నరసింహ రెడ్డి పర్యవేక్షణలో కుంకుమ పూజలు నిర్వహించారు. శుక్రవారం భక్తులు గాయత్రీ దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు భాలభాస్కర్ శర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## సన్‌రైజ్ స్కూల్ మూర్తికి డాక్టరేట్



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

అరసవల్లిలోని సన్‌రైజ్ స్కూల్ కరెస్పాండెంట్ పొట్నూరు వెంకట రమణమూర్తికి డాక్టరేట్ లభించింది. విద్యారంగంలో రమణమూర్తి అందిస్తున్న సేవలకు గాను అమెరికాకు చెందిన డే స్ప్రింగ్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం ఈ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా అరుకులో గురువారం జరిగిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆమోస్ జేమ్స్ ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. రమణమూర్తికి డాక్టరేట్ ప్రదానం పట్ల అపుస్మా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.లక్ష్మణరావు, మోహనరెడ్డిలు అభినందనలు తెలిపారు.

## ఆక్స్‌ఫర్డ్‌లో సంప్రదాయంగా దసరా

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

నగరంలోని పాత హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో దసరా వేడుకలు సంప్రదాయ బద్ధంగా సాగాయి. ఈ సందర్భంగా దసరా పండగ వెనుక ఉన్న రెండు చారిత్రక, ఇతిహాస కథనాలను విద్యార్థులు రెండు వేర్వేరు స్కిట్‌ల ద్వారా అద్భుతంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.కిరణ్‌కుమార్, కో-ఆర్డినేటర్లు నిరోషా, దేవి, విజయ తదితరులు పాల్గొన్నారు.



## వైద్యచికిత్సకు విరాళం

(సత్యంన్యూస్, ఎచ్చెర్ల)



ముద్దాడ ఎంపీపీ స్కూల్‌లో మూడో తరగతి చదువుతున్న ముద్దాడ పవిత్రకు డాక్టర్ అరిక తోట కనకరాజు, ఉమ దంపతులు రూ.5వేలు విరాళం అందజేశారు. తండ్రి రాజారావు నిరుపేద. పవిత్ర కిడ్నీ సమస్యతో చిన్నతనం నుంచి బాధపడుతోంది. రాగోలు జెమ్స్ ఆసుపత్రి వైద్యులు పరీక్షలు చేసి పాడైన కిడ్నీని తొలగించాలని, రెండో కిడ్నీ కూడా పాడవుతుందన్నారు. ప్రధానోపాధ్యాయుడు మణిపాత్రుని నాగేశ్వరరావు కూడా వైద్య ఖర్చుల కోసం నిధులు సమకూర్చారు.

## తక్షణం ఇసుక అందుబాటులోకి తేవాలి

(సత్యంన్యూస్, టెక్కలి)

ఉచితంగా ఇసుక అందజేస్తామని కూటమి నాయకులు హామీ ఇచ్చినప్పటికీ నేడు అధిక రేట్లు చెల్లించగలిగిన కొద్దిమందికి మాత్రమే ఇసుక లభిస్తోందని, ఇసుక లభించక చాలావరకు నిర్మాణ పనులు ఆగిపోయాయని, తక్షణం ఇసుక అందుబాటులోకి తేవాలని సీపీఎం నాయకులు నంబూరు షణ్ముఖరావు డిమాండ్ చేశారు. శుక్రవారం టెక్కలి తహసీల్దార్ కార్యాలయం వద్ద సిటు, సీపీఎం కమిటీలు ధర్నా నిర్వహించారు. ప్రస్తుతం ఒక ట్రాక్టర్ ఇసుక రూ.8,500కు బ్లాక్‌లో అమ్ముతున్నారంటే ప్రభుత్వం ఫ్రీ ఇసుక నినాదం ఏమైందని వారు ప్రశ్నించారు. అనంతరం తహసీల్దార్ అనుమతితో సీనియర్ అసిస్టెంట్‌కు మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొల్లి ఎల్లయ్య, బగాది వాసుదేవరావు, సిటు నాయకులు సత్తారు ఉత్తర, సత్తారు వేణు, బమ్మిడి అప్పన్న, తిర్లంగి అప్పన్న, బెండి హరిబాబు, గూన త్రినాథ్, క్రిష్ణ, మల్లేసు తదితరులు పాల్గొన్నారు.




## నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఇటీవల మరణించిన ఎస్.ఎస్ జ్యూయలరీస్ అధినేతల తల్లి కిల్లంశెట్టి తవిటమ్మ జ్ఞాపకార్థం న్యూకాలనీలోని భగవాన్ శ్రీ సత్యసాయి మందిరంలో నిర్వహిస్తున్న సత్యసాయి అన్నపూర్ణ నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. ఈమేరకు చెక్కును ఎమ్మెల్యే గొండు శంకర్ చేతుల మీదుగా ట్రస్ట్‌కు ఇప్పించారు. కార్య క్రమంలో అంధవరపు ప్రసాద్, సంతోష్‌తో పాటు తవిటమ్మ తనయులు కిల్లంశెట్టి సత్యనారాయణ, శ్రీనివాస్, సురేష్, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.



# తెల్లకార్డు.. పింఛన్.. ఇళ్లు

(మొదటిపేజీ తరువాయి)

ఇందుకు నిదర్శనం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ప్రజాదర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే గొండు శంకర్ నగరంలోని 22 నుంచి 42 డివిజన్ల పరిధిలో 21 వార్డుల నుంచి సమస్యలకు పరిష్కారం చూపించేందుకు ప్రజాదర్బార్‌ను నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి కోరుతూ అర్జీదారులు ప్రజాదర్బార్ వద్ద బారులుతీరి సమస్యలను ఏకరువుపెట్టారు. కార్యక్రమానికి కమిషనర్ ప్రసాద్, తహసీల్దార్ గణపతితో పాటు 21 డివిజన్ల టీడీపీ ఇన్‌చార్జీలు హాజరయ్యారు. ప్రజాదర్బార్ కార్యక్రమానికి 21 డివిజన్ల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సుమారు 200 అర్జీలు అందినట్టు అధికారులు పేర్కొన్నారు.

### విశేష స్పందన

ప్రజాదర్బార్‌కు వచ్చినవారిలో ఎక్కువ మంది ఇళ్లు, ఇంటి స్థలం, తెల్లకార్డు, పింఛను కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇన్‌ఛార్జీలు ఆయా వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అర్జీలు పెట్టారు. స్వీకరించిన దరఖాస్తులను ఆయా విభాగాలకు పంపించి వాటిని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే శంకర్ అర్జీదారులకు స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా నగరం పరిధిలో ప్రజాదర్బార్ నిర్వహించడంపై నగర పౌరుల నుంచి విశేష స్పందన కనిపించింది. వ్యక్తిగత సమస్యలపై అర్జీదారులంతా ఎమ్మెల్యేను కలిసి విన్నవించి సమస్యకు పరిష్కారం చూపించాలని కోరారు. అర్జీదారుల్లో ఎక్కువ మంది టిడ్కో గృహాల కోసం 2017లో ప్రభుత్వానికి నగదు జమచేసినా ఇళ్లు మంజూరు చేయలేదని విన్నవించారు. మరికొందరు బాధితులు ఇళ్లు మంజూరు చేసినట్టు పేర్కొన్నా, ఇప్పటి వరకు స్వాధీనపరచలేదని విన్నవించారు. ఇంకొందరు ఇంటి బిల్లుల బకాయి చెల్లింపులు పునరుద్ధరించాలని కోరారు. కొందరు ఇళ్లు మంజూరు చేయాలని కోరగా, మరికొందరు ఇంటి స్థలం కేటాయించాలని అర్జీ పెట్టుకున్నారు. వీటితో పాటు వితంతు, వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని, నిలిచిపోయిన పింఛన్ పునరుద్ధరించాలని కొందరు అభ్యర్థించారు. తెల్లకార్డు మంజూరు చేయాలని, రద్దు చేసిన కార్డును పునరుద్ధరించాలని కొందరు అర్జీలు సమర్పించారు. ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు మంజూరు చేయాలని పలువురు అర్జీలు ఇచ్చారు. ఇంటి పన్ను తగ్గించాలని పలువురు విన్నవించారు. వీటితో పాటు ఆయా డివిజన్లలో గత ఐదేళ్ల కాలంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, దీనివల్ల రోడ్లు, మురుగు కాలువలు శిథిలావస్థకు చేరినట్టు టీడీపీ డివిజన్ ఇన్‌ఛార్జిలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. నగరంలోని శివారు కాలనీల్లో సమస్యలు పరిష్కారానికి చొరవ చూపించాలని ఎమ్మెల్యేను స్థానిక టీడీపీ నాయకులు కోరారు.

### సమస్యకు పరిష్కారం చూపిస్తాం

గతానికి భిన్నంగా ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొనే వినూత్న ప్రయత్నం చేసిన ఎమ్మెల్యే శంకర్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవడంపై ఎమ్మెల్యే గొండు శంకర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు స్పష్టం చేశారు. వ్యక్తిగత సమస్యలతో పాటు తమ ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించాలని, రోడ్లు, డ్రైన్లు ఏర్పాటు చేయాలని, కూరుకుపోయిన డ్రెయిన్లను పునరుద్ధరించాలని వినతులు అందినట్టు తెలిపారు. మున్సిపల్ కుళాయిల ద్వారా తాగునీరు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, మరికొన్ని చోట్ల సరఫరా కావడం లేదని అర్జీలు వచ్చినట్టు తెలిపారు. శివారు కాలనీలకు సైతం కుళాయిల ద్వారా తాగునీరు అందించాలని వినతులు అందాయి. ప్రజాదర్బార్‌లో వచ్చిన వినతులను శాఖల వారీగా సమీక్షించి ఆయా విభాగాల ద్వారా త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్, డివిజన్ ఇన్‌ఛార్జిలు అంధవరపు సంతోష్, పాండ్రంకి శంకర్, కొర్ను ప్రతాప్, దాస్యం రాంబాబు, రోణంకి కళ్యాణ్, జామి భీమశంకర్, కవ్వాడి సుశీల, పాలిశెట్టి మల్లిబాబు, కేశవ రాంబాబు, కోరాడ రాంబాబు, మైలిపల్లి నర్సింహమూర్తి, సచివాలయం, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed by N.V.S. prasad, at Srikakulam and published by SATYAM PRINTERS, plot No. 8, Santamma colony, Srikakulam- 532001, Andhrapradesh on behalf of SANCHALANA SAYANKALA PATRIKA SATYAM, Srikakulam. Editor N.V.S. Prasad, Srikakulam, Andhra Pradesh. APTEL No. 2005/17967. Postal Reg. No. D/RNP/SKL-12/12-15.